रजिस्ट्री सं. डि. २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య. డి. 221

Price : Rs. 5-00
మూల్యము : రూ. 5-00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण

**EXTRAORDINARY**

అసాధారణ

भाग XVI अनुभाग 1

Part XVI Section 1

భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

सं/-१ नई दिल्ली सोमवार २ जूलै १९९० ११ आषाढ १९१२ शक खंड ५
No. 1 New Delhi Monday 2nd, July 1990 11th Ashad 1912 Saka Vol. 5
సంఖ్య. 1 న్యూఢిల్లీ సోమవారము 2వ జూలై 1990 11వ ఆషాఢ 1912 శక సంపుటము 5

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 25th October, 1989/3rd Kartik 1911 Saka

The Translations in Telugu of the following, namely :—

(1) The Protection of Civil Rights Act, 1955 (Act 22 of 1955), (2) The Cattle Trespass Act, 1871 (Act 1 of 1871) and (3) The Specific Relief Act, 1963 (Act 47 of 1963), are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ.
## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ 25 అక్టోబరు, 1989/3వ కార్తీక 1911 శక

ఈ క్రింది చట్టములు, అనగా :—

(1) ది ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్టు, 1955 (1955లోని 22వ చట్టము) (2) ది కేటల్ ట్రెస్‌పాస్ యాక్టు, 1871 (1871లోని 1వ చట్టము) మరియు (3) ది స్పెసిఫిక్ రిలీఫ్ యాక్టు, 1963 (1963లోని 47వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారముక్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠము లైనట్లు భావించవలెను.

# పశువుల అక్రమ ప్రవేశ చట్టము, 1871
# (1871 లోని 1 వ చట్టము)

[13 జనవరి, 1871]

**పశువుల అక్రమప్రవేశమునకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుటకైన చట్టము.**

పశువుల అక్రమప్రవేశమునకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుట సముచితమైనందున; ప్రస్తావన.

ఇందుమూలముగ ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది :—

## అధ్యాయము-1

## ప్రారంభిక

[1][1. (1) ఈ చట్టమును పశువుల అక్రమ ప్రవేశ చట్టము, 1871 అని పేర్కొనవచ్చును,] మరియు — నామము మరియు విస్తరణ

(2) ఇది, [2][1956 నవంబరు 1 వ తేదీకి అవ్యవహిత పూర్వము భాగము-బి, రాజ్యములలో చేరియుండిన రాజ్య క్షేత్రములకును,] ప్రెసిడెన్సీ పట్టణములకును, మరియు రాజ్య ప్రభుత్వము ఆయా సమయములందు అధికారిక రాజపత్రములో అధిసూచనద్వారా, దీని అమలునుండి మినహాయించు స్థానిక ప్రాంతములకును తప్ప, యావద్భారత దేశమునకు విస్తరించును.

[3] (3) x x x x x

2. రద్దు చేయు చట్టము, 1938 (1938 లోని 1 వ చట్టము) ద్వారా రద్దు చేయబడినది. — చట్టముల రద్దు—రద్దు చేయబడిన చట్టములనుగూర్చిన నిర్దేశములు.

3. ఈ చట్టములో :— — అర్థాన్వయఖండము.

"పోలీసు అధికారి" యందు గ్రామ కాపరికూడ చేరియుండును, మరియు "పశువుల" యందు ఏనుగులు, ఒంటెలు, గేదెలు, గుర్రములు, ఆడు గుర్రములు, విత్తులు కొట్టిన గుర్రములు, పొట్టిజాతి గుర్రములు, గుర్రపు పిల్లలు—మగవి, ఆడవి—కంచర గాడిదలు, గాడిదలు, పందులు, పొట్టేళ్లు, ఆడ గొర్రెలు, గొర్రెలు; గొర్రెపిల్లలు, మేకలు మరియు మేకపిల్లలు చేరియుండును [4][మరియు],

[5]["స్థానిక ప్రాధికారి" అనగా ఒక నిర్దిష్ట స్థానిక ప్రాంతములో ఏవేని విషయములను గూర్చి నియంత్రణమునకు, పరిపాలనకు శాసనముద్వారా ఆయాసమయములయందు అధికారము నిహితము చేయబడిన వ్యక్తుల నికాయము అని అర్థము; మరియు

"స్థానిక నిధి" అనగా స్థానిక ప్రాధికారి నియంత్రణము లేక సిర్వహణాధీనము నందున్న ఏదేని నిధి అని అర్థము].

---

1 మూల పరిచ్ఛేదము 1కి బదులుగా, 1891లోని 1వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 1 ఉంచబడినది.

2 "భాగము 'బి' రాజ్యముల"కు బదులుగా శాసనముల అనుకూలానుసరణము (నెం. 2) ఉత్తరువు, 1956 ద్వారా ఉంచబడినది.

3 ప్రతిస్థితము చేయబడిన ఉపపరిచ్ఛేదము (3), 1914 లోని 10వ చట్టము, పరిచ్ఛేదము 3, అనుసూచి-II చే రద్దుచేయబడినది.

4 1819లోని 1వ చట్టము, పరిచ్ఛేదము 2 ద్వారా చొప్పించబడినది.

5 1887 జనవరి 14వ తేదీ తర్వాత చేయబడిన చట్టము లన్నింటికి వర్తించునట్టి సాధారణ ఖండముల చట్టము,1897 (1897లోని 10వ చట్టము) పరిచ్ఛేదము 3 ఖండము (28)లోని నిర్వచనము చూడుము.

అ ధ్యా య ము—2

## బందెలదొడ్లు మరియు బందెలదొడ్ల రక్షకులు

బందెలదొడ్ల స్థాపన.

4. జిల్లా మేజిస్ట్రేటు, రాజ్య ప్రభుత్వ సాధారణ నియంత్రణకు లోబడి, ఆయా సమయములలో ఒసగు ఆదేశములనుబట్టి ఆయా స్థలములలో బందెలదొడ్లు స్థాపింపబడవలెను.

బందెల దొడ్డిని ఏ గ్రామము ఉపయోగించవలసియుండునో జిల్లా మేజిస్ట్రేటుచే నిర్ధారణ చేయబడవలెను.

బందెలదొడ్ల నియంత్రణము, మరియు బందెలో పెట్టబడిన పశువుల మేతకగు ఖర్చుల రేటు.

5. బందెలదొడ్లు జిల్లా మేజిస్ట్రేటు నియంత్రణక్రింద ఉండవలెను, మరియు బందెలో పెట్టబడిన పశువులకు మేత వేయుటకు, వాటికి నీళ్ళు పెట్టుటకు అగు ఖర్చుల రేట్లను ఆయన నియతము చేయవలెను మరియు ఆయా సమయములందు వాటిని మార్చవచ్చును.

బందెలదొడ్ల రక్షకుల నియామకము.

[1][6. రాజ్యప్రభుత్వము ప్రతి బందెల దొడ్డికి ఒక బందెల దొడ్డి రక్షకుని నియమించవలెను.

బందెలదొడ్డి రక్షకులు ఇతర పదవులను నిర్వహించవచ్చును.

ఏ బందెల దొడ్డి రక్షకుడైనను ఆ పదవితోపాటు ప్రభుత్వము క్రింద ఏదేని ఇతర పదవిని అదే కాలములో నిర్వహించవచ్చును.

బందెల దొడ్డి రక్షకులు పబ్లిక్ సేవకులై యుండుట.

ప్రతి బందెల దొడ్డి రక్షకుడు భారత శిక్షా స్మృతి (1860లోని 45వ చట్టము)లో నిర్వచింపబడినట్లు పబ్లికు సేవకుడుగ భావింపబడవలెను.]

## బందెలదొడ్డి రక్షకుల కర్తవ్యములు

రిజిస్టర్లను ఉంచుట మరియు వివరణలను అందజేయుట.

7. ప్రతి బందెలదొడ్డి రక్షకుడు రాజ్యప్రభుత్వము ఆయా సమయములందు ఆదేశించు విధముగా రిజిస్టర్లను ఉంచవలెను మరియు వివరణలను అందజేయవలెను.

అభిగ్రహణములను రిజిస్టరు చేయుట.

8. పశువులు బందెల దొడ్డికి తేబడినపుడు బందెలదొడ్డి రక్షకుడు, తన రిజిస్టరులో ఈ క్రిందివాటిని నమోదుచేయవలెను, అవేవనగా,—

(ఎ) జంతువుల సంఖ్య మరియు వాటి వర్ణన.

(బి) అవి అట్లు ఏ దినమున మరియు ఏ వేళకు తేబడినవి.

(సి) అభిగ్రహణము చేసిన వ్యక్తి పేరు, నివాసము, మరియు

(డి) తెలిసినచో, వాటి సొంతదారు పేరు మరియు నివాసము.

అతడు ఆ నమోదు యొక్క నకలును, అభిగ్రహణము చేసిన వ్యక్తికి లేక అతని ఏజెంటుకు ఈయవలెను.

పశువుల బాధ్యతను వహించుట మరియు వాటికి మేతవేయుట.

9. బందెలదొడ్డి రక్షకుడు ఇందు ఇటు పిమ్మట ఆదేశింపబడినట్లు పశువులను గూర్చి పరిష్కారము జరుగు వరకు వాటి బాధ్యత వహించి వాటికి మేత వేసి నీరు పెట్టవలెను.

అధ్యాయము-3

## పశువులను బందెలో పెట్టుట

భూమిని నాశము చేయు పశువులు.

10. ఏ దేని భూమిని సేద్యము చేయువ్యక్తి, లేక ఆక్రమణదారు, లేక ఏదే భూమిపై పైరును లేక పంటను పండించుటకు నగదు అప్పు ఇచ్చిన ఎవరేని వ్యక్తి, లేక అట్టి పైరును లేక పంటను లేక అందలి ఏదేని పాలును కొనిన లేక తాకట్టు పెట్టుకొనిన వ్యక్తి.

అట్టి భూమిపై అక్రమముగా ప్రవేశించి, భూమినిగాని, దానిపైగల ఏదేని పైరును లేక పంటనుగాని నాశముచేయుచున్న ఏదేని పశువులను అభిగ్రహణముజేసి లేక అభిగ్రహింపజేసి,

---

[1] అనుకూలానుసరణ ఉత్తరువు, 1937 ద్వారా ఉంచబడినది.

ఆ భూమి ఉన్నట్టి గ్రామమున స్థాపింపబడిన బందెలదొడ్డికి [1][ఇరువది నాలుగు గంటల లోపల వాటిని పంపవలెను, లేదా పంపబడునట్లు చేయవలెను].

పోలీసు అధికారులందరును —

(ఎ) అట్టి అభిగ్రహణములకు ప్రతిఘటనను నివారించుటలోను,

(బి) అట్టి అభిగ్రహణములను చేయు వ్యక్తుల నుండి వాటిని తప్పించుటను నివారించుటలోను,

కోరబడినప్పుడు తోడ్పడవలెను.

అభిగ్రహణములకు పోలీసుల తోడ్పాటు.

11. [2][పబ్లిక్ రోడ్లు, విహారస్థలములు, తోటలు, కాలువలు, మురుగు నీటి పారుదల నిర్మాణములు, పోతగట్లు మొదలగు వాటి బాధ్యత వహించు వ్యక్తులు మరియు పోలీసు అధికారులు అట్టి రోడ్లు, స్థలములు, తోటలు, కాలువలు, మురుగు నీటి పారుదల నిర్మాణములు, పోతగట్లు మొదలగు వాటినిగాని, అట్టి రోడ్ల, కాలువలు, మురుగు నీటి పారుదల నిర్మాణముల లేక పోతగట్ల ప్రక్కలను లేక సానువులనుగాని నాశనము చేయుచున్న లేక వాటిపై తిరుగాడుచున్న ఏవేని పశువులను అభిగ్రహణము చేయవచ్చును లేక అభిగ్రహణము చేయించవచ్చును.

పబ్లిక్‌రోడ్లను, కాలువలను పోతగట్లను నాశనము చేయు పశువులు.

మరియు [3][వాటిని ఇరువది నాలుగు గంటల లోపల అత్యంత సమీపమునగల బందెల దొడ్డికి పంపవలెను, లేక పంపునట్లు చేయవలెను.]

12. [4][బందెల దొడ్డి రక్షకుడు, పైన చెప్పబడినట్లు బందెలో పెట్టబడిన ప్రతి యొక పశువునకు ఈ విషయమై రాజ్య ప్రభుత్వముచే ఆధికారిక రాజపత్రములో అదిసూచన ద్వారా తత్సమయమున విహితము చేయబడియున్న స్కేలు ప్రకారము జుర్మానాను వసూలు చేయవలెను. వేరువేరు స్థానిక ప్రాంతములకు వేరు వేరు స్కేళ్ళను విహితము చేయవచ్చును.

బందెలో పెట్టబడిన పశువులపై జుర్మానా.

అట్లు వసూలు చేయబడిన జుర్మానాలన్నియు, రాజ్య ప్రభుత్వము నిర్దేశించునట్టి అధికారిద్వారా జిల్లా మేజిస్ట్రేటుకు పంపబడవలెను.]

జుర్మానాల మరియు పశువుల మేతకు మరియు నీటికి అగు ఖర్చుల రేట్ల జాబితాను ప్రతి బందెల దొడ్డి మీద గాని, దానికి దగ్గరగా గాని, సుస్పష్టముగా కనుపించు స్థలమునందు, పెట్టియుంచవలెను.

జుర్మానాల మరియు మేత ఖర్చుల జాబితా.

## అధ్యాయము—4

## పశువుల అప్పగింత లేక విక్రయము

13. బందెలో పెట్టబడిన పశువుల సొంతదారుగాని అతని ఏజెంటుగాని హాజరై ఆ పశువులను క్లెయిము చేసినచో, అట్టి పశువుల విషయమున అయిన ఖర్చులను, జుర్మానాలను అతడు చెల్లించిన మీదట, బందెల దొడ్డి రక్షకుడు వాటిని అతనికి అప్పగించవలెను.

ఆ పశువులను వాపసు తీసికొనిన మీదట ఆ సొంతదారుగాని అతని ఏజెంటు గాని ఆ బందెలదొడ్డి రక్షకునిచే ఉంచబడిన రిజిష్టరులో అవి ముట్టినట్లు సంతకము చేయవలెను.

స్వంతదారు, పశువులను క్లెయిముచేసి జుర్మానాలను, ఖర్చులను చెల్లించినప్పుడు ప్రక్రియ.

---

1 "అనవసరమైన జాప్యము లేకుండా వాటిని తీసుకొనవలెను లేక తీసుకొనబడునట్లు చేయవలెను"కు బదులుగా 1891 లోని 1వ చట్టపు, పరిచ్ఛేదము 3 ద్వారా ఉంచబడినది.

2 పరిచ్ఛేదము 11 యొక్క పరిధింపునకై, అడవులకు, భారతీయ అడవుల చట్టము, 1927 (1927 లోని 17వ చట్టము); పరిచ్ఛేదము 70, చూడుము, రైలుమార్గములకు భారతీయ రైలుమార్గముల చట్టము ను,1890 (1890 లోని 9వ చట్టము) ను చూడుము.

3 "అనవసర జాప్యము లేకుండా వాటిని తీసుకొనవలెను"కు బదులుగా 1891లోని 1వ చట్టము, పరిచ్ఛేదము 4 ద్వారా ఉంచబడినవి.

4 మూల పరిచ్ఛేదము 12కు బదులుగా 1921 లోని 17వ చట్టము, పరిచ్ఛేదము 2 ద్వారా ఉంచబడినది. భారతీయ అడవుల చట్టము, 1927 (1927 లోని 17వ చట్టము) యొక్క 71వ పరిచ్ఛేదములో కూడా చూడుము.

ఒక వారము లోపల పశువులు క్లెయిము చేయబడనిచో ప్రక్రియ.

**14.** పశువులు బందెలో పెట్టబడిన తేదీ నుండి ఏడు దినములలోపల క్లెయిము చేయబడనిచో బందెల దొడ్డి రక్షకుడు ఆ సంగతిని అత్యంత సమీపమునగల పోలీసు ఠాణా బాధ్యత వహించిన అధికారికిగాని, జిల్లా మేజిస్ట్రేటు ఈ విషయమున నియమించునట్టి ఇతర అధికారికి గాని రిపోర్టు చేయవలెను.

అటుపై అట్టి అధికారి తన కార్యాలయములో సుస్పష్టముగా కనుపించు భాగమునందు ఈ క్రింది వాటిని తెలియపరచు ఒక నోటీసును అంటించవలెను:

(ఎ) పశువుల సంఖ్య, వాటి వర్ణన ;

(బి) అవి అభిగ్రహణము చేయబడిన స్థలము;

(సి) అవి బందెలో పెట్టబడిన స్థలము.

మరియు ఆగ్రామములోను అభిగ్రహణము చేసిన స్థలమునకు అత్యంత సమీపమునగల మార్కెటు వద్దను, దండోరా ద్వారా అట్టి నోటీసును చాటింపు చేయించవలెను. నోటీసు పెట్టిన తేదీ నుండి ఏడు దినముల లోపల ఆ పశువులు క్లెయిము చేయబడనిచో, సదరు అధికారిగాని ఆతని సిబ్బందిలో నుండి అందు నిమిత్తమై ప్రతినియోజితుడైన అధికారిగాని బహిరంగ వేలముద్వారా జిల్లా మేజిస్ట్రేటు సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువుద్వారా ఆయా సమయములలో నిర్దేశించు నట్టి స్థలములలోను అట్టి సమయమునను మరియు అట్టి షరతులకు లోబడియు ఆ పశువులను విక్రయించవలెను;

అయితే, ఏవేని అట్టి పశువులు, పైన చెప్పినట్లు విక్రయింపబడినచో సరసమైన ధర రాదని జిల్లా మేజిస్ట్రేటు అభిప్రాయపడినచో, ఆయన సబబని తలచురీతిగా వాటిని అమ్మ వచ్చును.

అభిగ్రహణము యొక్క శాసనబద్ధతను గూర్చి వివాదపడి డిపాజిటు చేయు స్వంతదారుకు అప్పగింత.

**15.** సొంతదారుగాని అతని ఏజెంటుగాని హాజరై, అభిగ్రహణము శాసన విరుద్ధమైనందువ 20వ పరిచ్ఛేదము క్రింద సొంతదారుఫిర్యాదు చేయనున్నాడను ఆధారముపై, సదరు జుర్మానాలను, ఖర్చులను చెల్లించుటకు నిరాకరించినచో, అపుడు ఆ జుర్మానాలను మరియు ఆ పశువుల విషయమున అయిన ఖర్చులను డిపాజిటు చేసిన మీదట, ఆ పశువులను అతనికి అప్పగించవలెను.

స్వంతదారు జుర్మానాలను, ఖర్చులను చెల్లించుటకు నిరాకరించినప్పుడు లేక చెల్లించనప్పుడు విక్రయ

**16.** సొంతదారుగాని అతని ఏజెంటుగాని హాజరై సదరు జుర్మానాలను మరియు ఖర్చులను చెల్లించుటకు నిరాకరించినచో లేక చెల్లించనిచో లేక (15వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన సందర్భములో) వాటిని డిపాజిటు చేయనిరాకరించినచో లేక డిపాజిటు చేయనిచో, ఆ పశువులను, లేక వాటిలో అవశ్యకమైనన్నింటిని 14వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడినట్లు అట్టి అధికారి, అట్టి స్థలమున, అట్టి సమయమున, మరియు అట్టి షరతులకు లోబడి, బహిరంగ వేలము ద్వారా విక్రయించవలెను.

జుర్మానాలను మరియు ఖర్చులను మినహాయించు కొనుట.

వసూలు చేయదగు జుర్మానాలను మరియు విక్రయమునకైన ఖర్చులు ఏవేని ఉన్నచో, వాటితోసహా, మేతవేయుటకు, నీరు పెట్టుటకు అయిన ఖర్చులను ఆ విక్రయము ద్వారా వచ్చిన రాబడిలో నుండి మినహాయించుకొనవలెను.

విక్రయింపబడని పశువులను మరియు క్రయధనములో మిగిలిన దానిని అప్పగించుట.

సొంతదారుకుగాని అతని ఏజెంటుకుగాని, మిగిలినపశువులను, మరియు క్రయధనములో ఏదేని మిగిలినచో ఆ మిగులును, ఈ క్రింది వాటిని చూపు లెక్కతోసహా, అప్పగించవలెను:—

(ఎ) అభిగ్రహణము చేయబడిన పశువుల సంఖ్య;

(బి) అవి ఎంత కాలము నుండి బందెలో పెట్టబడియున్నవి;

(సి) జుర్మానాలు, మరియు అయిన ఖర్చుల మొత్తము;

(డి) విక్రయింపబడిన పశువుల సంఖ్య;

(ఇ) విక్రయము ద్వారా వచ్చిన రాబడి; మరియు

(ఎఫ్) ఆ రాబడి వ్యయము చేయబడిన రీతి.

రసీదు.

సొంతదారుగాని అతని ఏజెంటు గాని తనకు పశువులు అప్పగింపబడినందుకును అట్టి లెక్క ప్రకారము క్రయధనములో (ఏదేని) మిగిలినది తనకు చెల్లింపబడినందుకును రసీదు ఈయవలెను.

**17.** విక్రయము చేసిన అధికారి అట్లు మినహాయింపబడిన జుర్మానాలను జిల్లా మేజిస్ట్రేటుకు పంపవలెను. జుర్మానాల, వ్యయముల మరియు విక్రయపు రాబడిలోని మిగుళ్ల వ్యయనము.

16వ పరిచ్ఛేదము క్రింద మినహాయింపబడి, మేత పెట్టుటకు మరియు నీరు పెట్టుటకు అయిన ఖర్చులు, బందెలదొడ్డి రక్షకునికి చెల్లింపబడవలెను. ఆ బందెలదొడ్డి రక్షకుడు 13వ పరిచ్ఛేదము క్రింద అట్టి ఖర్చులకుగాను తనకు ముట్టిన సొమ్మునంతను కూడ ఉంచుకొని వినియోగించవలెను.

పశువుల విక్రియపు రాబడిలోని మిగులులో క్లెయిము చేయబడని దానిని, జిల్లా మేజిస్ట్రేటుకు పంపవలెను. ఆయన దానిని మూడుమాసములవరకు డిపాజిటుగా ఉంచుకొని, ఆ కాలావధిలోపల దానికై ఎట్టి క్లెయిము చేయబడకపోయినచో, మరియు నిరూపింప బడకపోయినచో, ఆ కాలావధి ముగిసిన మీదట, ఆయన [1][దానిని ఆ రాజ్యపు రెవెన్యూల రూపమున ఉంచుకొనినట్లు భావింపబడవలెను.]

**18.** [జుర్మానాల వినియోగము మరియు క్లెయిము చేయబడని విక్రయపు రాబడులు] ఏ. ఓ. 1937 ద్వారా రద్దు చేయబడినది.

**19.** ఏ పోలీసు అధికారిగాని, బందెలదొడ్డి రక్షకుడుగాని ఈ చట్టములోని నిబంధనల క్రింద నియమింపబడిన ఇతర అధికారిగాని ఈ చట్టము క్రింది ఏదేని విక్రియములో ప్రత్యక్షముగనైనను పరోక్షముగనైనను ఏ పశువును కొనరాదు. ఈ చట్టము క్రింది విక్రయములలో అధికారులు మరియు బందెలదొడ్డి రక్షకులు పశువులను కొనరాదు.

బందెలదొడ్డి రక్షకుడు ఎవరైనను, బందెలో పెట్టబడిన పశువును దేనినైనను, మేజిస్ట్రేటుచే, లేక సివిలు న్యాయస్థానముచే దానిని విడుదలచేయుటకుగాని, అప్పగించుటకు గాని ఉత్తరువు చేయబడిననే తప్ప, ఈ అధ్యాయములోని పూర్వభాగము ననుసరించి కాక అన్యథా విడుదల చేయరాదు లేక అప్పగించరాదు. బందెలదొడ్డి రక్షకులు బందెలో పెట్టబడిన పశువులను ఎప్పుడు విడుదల చేయరాదు.

[2][అధ్యాయము - 5]

## శాసన విరుద్ధమైన అభిగ్రహణమును లేక నిరోధమునుగూర్చిన ఫిర్యాదులు

**20.** ఎవరేని వ్యక్తి ఈ చట్టము క్రింగ తన పశువులు అభిగ్రహణముచేయబడినచో లేక అట్లు అభిగ్రహణముచేయబడి, ఈ చట్టమును ఉల్లంఘించి నిరోధింపబడినచో, ఆ అభిగ్రహణము చేయబడిన తేదీ నుండి పది దినములలోపల ఎప్పుడైనను, జిల్లా మేజిస్ట్రేటుకు గాని, జిల్లా మేజిస్ట్రేటు నిర్దేశము లేకుండ నేరారోపణలను గైకొని విచారణ చేయుటకు ప్రాధికారము పొందిన ఎవరేని ఇతర మేజిస్ట్రేటుకుగాని ఫిర్యాదు చేయవచ్చును. ఫిర్యాదులు చేయు అధికారము.

**21.** ఫిర్యాదిచే స్వయముగాగాని, పరిస్థితులను స్వయముగా ఎరిగియున్న ఏజెంటుచేగాని ఫిర్యాదు చేయబడవలెను. ఫిర్యాదు వ్రాతరూపమునగాని, వాగ్రూపమునగాని ఉండవచ్చును. అది వాగ్రూపమున ఈయబడినచో మేజిస్ట్రేటు దాని సారాంశమును వ్రాసి కొనవలెను. ఫిర్యాదు చేయబడిన మీదట ప్రక్రియ.

ఫిర్యాదిని లేక అతని ఏజెంటును పరీక్షించినమీదట ఫిర్యాదుకు సరియైన ఆధారము గలదని విశ్వసించుటకు కారణమున్నట్లు మేజిస్ట్రేటుకు తోచినచో, అతడు ఫిర్యాదుకు గురియైన వ్యక్తిని సమనుచేసి ఆ కేసును గూర్చి పరిశీలన జరుపవలెను.

**22.** అభిగ్రహణము లేక నిరోధము శాసన విరుద్ధమైనదని న్యాయ నిర్ణయము చేయబడినచో, పశువులను విడుదల చేయించుకొనుటకు ఫిర్యాది చెల్లించిన అన్ని జుర్మానాలు మరియు అతనికి అయిన అన్ని ఖర్చులతో సహా, ఆ అభిగ్రహణము లేక నిరోధము వలన కలిగిన నష్టమునకుగాను ఒక వంద రూపాయలకు మించకుండ యుక్తమైన నష్టపరిహారము అభిగ్రహణము చేసిన లేక పశువులను నిరోధించిన వ్యక్తిచే ఫిర్యాదికి చెల్లింపబడవలెనని మేజిస్ట్రేటు తీర్పు ఈయవలెను. శాసన విరుద్ధమైన అభిగ్రహణమునకై లేక నిరోధమునకై నష్టపరిహారము.

మరియు పశువులు విడుదల చేయబడియుండనిచో మేజిస్ట్రేటు, అట్టి నష్టపరిహారమును ఇప్పించుటయే గాక వాటి విడుదలకు ఉత్తరువు చేసి, ఈ చట్టము క్రింద వసూలు చేయదగు జుర్మానాలను మరియు ఖర్చులను పశువులను అభిగ్రహణముచేసిన లేక నిరోధించిన వ్యక్తి చెల్లించవలెనని ఆదేశించవలెను. పశువుల విడుదల.

---

1 "ఇందు ఇటు పిమ్మట నిబంధనల ప్రకారము వాటిని పరిష్కరించవలెను"కు బదులుగా అనుకూలానుసరణ ఉత్తరువు, 1937 ద్వారా ఉంచబడినది.

2 మూల అధ్యాయము 5 కు బదులుగా 1891 లోని 1వ చట్టము, పరిచ్ఛేదము 6 ద్వారా ఉంచబడినది.

నష్టపరిహారమును వసూలుచేయుట.

**23.** 22 వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన నష్టపరిహారము, జుర్మానాలు మరియు వ్యయములు, అవి మేజిస్ట్రేటుచే విధింపబడిన జుర్మానాలు అయియుండిన యెట్లో అట్లే వసూలు చేయబడవచ్చును.[1]

## అధ్యాయము — 6

## శాస్తులు

పశువుల అభిగ్రహణమును బలప్రయోగముతో ఎదిరించినందుకు లేక వాటిని తప్పించినందుకు శాస్తి.

**24.** ఈ చట్టము క్రింద అభిగ్రహణము చేయదగు పశువుల అభిగ్రహణమును బలప్రయోగముతో ఎదిరించువారెవరైనను,

మరియు అభిగ్రహణముచేసిన తరువాత ఆ పశువులను బందెల దొడ్డి నుండి గాని, ఈ చట్టము ద్వారా ప్రదత్తమను చేయబడిన అధికారముల క్రింద వ్యవహరించుచు ఆ పశువుల దగ్గరనే వుండి వాటిని బందెల దొడ్డికి తోలుకొనిపోవుచున్న లేక పోవుచున్న ఎవరేని వ్యక్తి నుండి గాని, తప్పించువారెవరైనను,

మేజిస్ట్రేటు సమక్షమున దోషిగా నేర నిర్ణీతుడయిన మీదట ఆరు మాసములకు మించని కాలావధివరకు కారావాసముతో గాని అయిదు వందల రూపాయలకు మించని జుర్మానాతో గాని, ఈ రెండింటితోగాని శిక్షింపబడవలెను.

పశువులను అక్రమ ప్రవేశము చేయనిచ్చుట ద్వారాచేసిన దుశ్చేష్టకై శాస్తి వసూలు.

[2]**25.** [3][దీని తరువాతి పరిచ్ఛేదము క్రిందగాని] ఏదేని భూమిపై పశువులను అక్రమ ప్రవేశము చేయనిచ్చుట ద్వారా చేసిన దుశ్చేష్టాపరాధమునకుగాని, విధింపబడిన ఏదేని జుర్మానాను, అక్రమప్రవేశము చేయుచున్నప్పుడే పశువులు అభిగ్రహణము చేయబడిన వైనను కాకున్నను, మరియు అవి ఆ అపరాధమునకై దోషిగా నేర నిర్ణీతుడయిన వ్యక్తియొక్క ఆస్తియైయున్నవైనను, లేక అక్రమప్రవేశము జరిగినపుడు అతని వశమునందు మాత్రమే యున్నవైనను, అక్రమప్రవేశము చేసిన పశువులన్నింటిని గాని, వాటిలో దేనినైననుగాని విక్రయించి వసూలు చేయవచ్చును.

భూమిని లేక పైరులను లేక పబ్లిక్‌రోడ్లను పందులు పాడు చేసినందుకు శాస్తి.

**26.** ఎవరేని పందుల సొంతదారు లేక కాపరి, నిర్లక్ష్యము వల్లగాని అన్యథా గాని, ఏదేని భూమినిగాని భూమిపై గల పైరులేక పంటనుగాని ఏదేని పబ్లికు రోడ్డును గాని, దానిపై అట్టి పందులను అక్రమ ప్రవేశము చేయనిచ్చుట ద్వారా పాడు చేసినచో లేక పాడు అగునట్లు చేయించినచో లేక పాడుచేయనిచ్చినచో అతడు, మేజిస్ట్రేటు సమక్షమున దోషిగా నేరనిర్ణీతుడైన మీదట పది రూపాయలకు మించని జుర్మానాతో శిక్షింపబడవలెను.

[4][రాజ్యప్రభుత్వము ఆయా సమయములందు ఆధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా, ఆ అధిసూచనలో నిర్దిష్టపరచబడు ఏదేని స్థానికప్రాంతము విషయమున, ఈ పరిచ్ఛేదమునందు పైన చెప్పబడిన భాగము, అది పందులకు మాత్రమే వర్తించు నిర్దేశమునకు బదులు సాధారణముగా పశువులకన్నింటికినిగాని, ఆ అధిసూచనలో పేర్కొనబడు ఏదేని ఒకరకపు పశువుల కన్నింటికిగాని, వర్తించు నిర్దేశమును కలిగియున్నట్లుగను, లేక "పది రూపాయలు" అను పదములకు బదులు "ఏబది రూపాయలు" అను పదములు ఉంచబడినట్లుగను, లేక అందు అట్టినిర్దేశము, అట్టి బదలాయింపు రెండును ఉన్నట్లుగను, చదువుకొనబడవలెనని ఆదేశించవచ్చును.]

---

1 భారత శిక్షాస్మృతి, 1860 (1860 లోని 45) యొక్క పరిచ్ఛేదములు 63 నుంచి 70 క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1898 (1898లోని 5) యొక్క పరిచ్ఛేదము 386, సాధారణ ఖండముల చట్టము, 1897 (1897లోని 10) యొక్క పరిచ్ఛేదము 25 చూడుము.

2 రైలు మార్గములపై పశువులు అక్రమముగా ప్రవేశించు విషయములో పరిచ్ఛేదము 25 యొక్క వర్తింపునకై, భారతీయ రైలు మార్గముల చట్టము, 1890 (1890లోని 9), పరిచ్ఛేదము 125 (3) చూడుము.

3 1891లోని 1వ చట్టము, పరిచ్ఛేదము 7 ద్వారా చొప్పించబడినది.

4 1891లోని 1వ చట్టము, పరిచ్ఛేదము 8 ద్వారా చొప్పించబడినది.

[5][...............................]

27. ఎవరేని బందెలదొడ్డి రక్షకుడు 19వ పరిచ్ఛేదపు నిబంధనలకు విరుద్ధముగ పశువులను విడుదలచేసినచో లేక కొనుగోలు చేసినచో లేక అప్పగించినచో లేక ఏవేని బందెలో పెట్టబడిన పశువులకు చాలినంత మేత, నీరు పెట్టనిచో, లేక ఈ చట్టముద్వారా అతనికి విధింపబడిన ఏవేని ఇతర కర్తవ్యములను నిర్వర్తించనిచో, మేజిస్ట్రేటు సమక్షమున దోషిగా నేరనిర్ణీతుడైన మీదట, అతడు దాయిత్వాధీనుడై యుండు ఏదేని ఇతర శాస్తికి అదనముగా, ఏబది రూపాయలకు మించని జుర్మానాతో శిక్షింపబడవలెను. కర్తవ్యములు నిర్వర్తించని బందెల దొడ్డి రక్షకునికి శాస్తి.

అట్టి జుర్మానాలను ఆ బందెలదొడ్డి రక్షకుని జీతములోనుండి మినహాయించుటద్వారా వసూలు చేయవచ్చును.

28. 25వ పరిచ్ఛేదము, 26వ పరిచ్ఛేదము లేక 27వ పరిచ్ఛేదముక్రింద వసూలు చేయబడిన జుర్మానాలన్నియు పూర్ణతఃగాని భాగతఃగాని నేరనిర్ణయము చేయు మేజిస్ట్రేటు తృప్తిచెందునట్లుగా రుజువు చేయబడిన నష్టమునకు లేక దండుగకు పరిహారముగా వినియోగింపబడవచ్చును. పరిచ్ఛేదములు 25, 26, లేక 27ల క్రింద వసూలుచేయబడిన జుర్మానాల వినియోగము.

అధ్యాయము—7

## నష్టపరిహారమునకై దావాలు

29. పశువుల అక్రమ ప్రవేశమువలన తన భూమిపైగల పైరుకు లేక ఇతర పంటకు నాశము కలిగిన ఏ వ్యక్తియైనను నష్టపరిహారమునకై ఏదేని సమర్థ న్యాయస్థానములో దావా వేయుటను ఇందులోనిదేదియు నిషేధించదు. నష్టపరిహారమునకై దావా చేయుహక్కు యొక్క వ్యావృత్తి

30. నేరనిర్ణయము చేయు మేజిస్ట్రేటుయొక్క ఉత్తరువు ద్వారా ఈ చట్టము క్రింద ఏ వ్యక్తికైనను చెల్లింపబడిన ఏదేని నష్టపరిహారము, అట్టి దావాలో నష్టపరిహారముగా అతనిచే క్లెయిము చేయబడిన లేక అతనికి ఇప్పించబడిన ఏదేని సొమ్మునుండి ముజరా చేయబడి మినహాయింపబడవలెను. ముజరా.

అధ్యాయము—8

## అనుపూరకములు

31. రాజ్య ప్రభుత్వము ఆయా సమయములందు ఆధికారిక రాజపత్రములో అధిసూచనద్వారా— కొన్ని ఉద్యోగ కృత్యములను స్థానిక ప్రాధికారికి అంతరణ చేయుటకు మరియు రాబడుల మిగుళ్లను స్థానిక నిధికి జమ కట్ట వలెనని ఆదేశించుటకు రాజ్య ప్రభుత్వమునకు అధికారము.

(ఎ) తమ పరిపాలనక్రింద యున్నవై, ఈ చట్టము అనులుజరుగుచున్న రాజ్య క్షేత్రములలోని ఏదేని భాగమునందలి ఏదేని స్థానిక ప్రాధికారికి, ఆ స్థానిక ప్రాధికారి అధికారితలోనున్న స్థానిక ప్రాంతములో, ఈ చట్టము క్రింద రాజ్యప్రభుత్వమునకు లేక జిల్లా మేజిస్ట్రేటుకు గల కృత్యములన్నింటినిగాని, వాటిలో దేనినైననుగాని. అంతరణము చేయవచ్చును.

[8][...............................]

(అనుసూచి) రద్దుచేయు చట్టము 1938 (1938లోని 1వ చట్టము) ద్వారా రద్దు చేయబడినది.

---

1 పరిచ్ఛేదము 26 యొక్క చివరి పేరా 1914 యొక్క 10వ చట్టముచే రద్దు చేయబడినది.

2 అధ్యాయము 8, 1891లోని 1వ చట్టము యొక్క 9వ పరిచ్ఛేదము ద్వారా చేర్చబడినది.

3 ఖండము (బి) పాక్షికముగా 1914లోని 10వ చట్టము ద్వారాను, పాక్షికముగా అనుకూలానుసరణ ఉత్తరువు, 1937 ద్వారాను రద్దు చేయబడినది.

# తప్పొప్పుల పట్టిక

## పశువుల అక్రమ ప్రవేశ చట్టము, 1871

| క్రమ సంఖ్య | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | 10 | 1 | లేక ఏదే | లేక ఏదేని |
| 2. | 10 | 5 | పైరును లే | పైరును లేక |
| 3. | 11 | 4 | కాలువలు, | కాలువల |
| 4. | 14 | 17 | పైన చెప్పినట్టు | పైన చెప్పినట్లు |
| 5. | 17<br>మార్జిను శీర్షిక | | జురావాల,—వ్యయముల మకియు విక్రయపు రాబడిలోని మిగుళ్ళ వ్యయనము. | జుర్మానాల, ఖర్చుల మరియు విక్రయపు రాబడిలోని మిగుళ్ళ వ్యయనము. |
| 6. | 19 | 1 | ఏ పోలీసు అధికారిగాని, బందెలదొడ్డి రక్షకుడుగాని | ఏ పోలీసు అధికారిగాని ఇతర అధికారిగాని, బందెలదొడ్డి రక్షకుడు గాని |
| 7. | ,, | 9 | అభిగ్రణహము | అభిగ్రహణము |
| 8. | అధ్యాయము—8 | శీర్షిక | అసుపూరకములు | అనుపూరకములు |
| 9. | 31<br>మార్జిను శీర్షిక | 8 | అదేశించుటకు | ఆదేశించుటకు |
| 10 | 31 | 4 | స్థానికి— | స్థానిక |